క్లుప్తంగా

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ

ఆమదాలవలస రూరల్: పేదలకు మెరుగైన విద్య అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తొగరాం గ్రామ పంచాయతీ సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ అన్నారు. తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సులభ పద్ధతిలో విద్యను అభ్యసించడానికి తగిన సౌకర్యాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పిస్తున్నారన్నారు. నాడు–నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. అమ్మ ఒడి, జగన్న విద్యా దీవెన, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. చదువు పేదరికానికి అడ్డం కాకూడదనే భావనతో విద్యాభివృద్ధికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఎంసీ చైర్మన్ రాఘవాచార్యులు, సచివాలయ కన్వీనర్ తమ్మినేని వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

సరుబుజ్జిలి: ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానం గురించి ప్రజలకు అవగాహన ఉండాలని తహసీల్దార్ జి.లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని పురుషోత్తపురం, అలమాజీపేట, ఫకీర్‌సాహెబ్‌పేట, సీతారామ్ నగర్ కాలనీల్లో శుక్రవారం మొబైల్ ఆటో ద్వారా ఓటు హక్కు వినియోగంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఆర్ఐ బాబూరావు, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లక్ష్యాలను పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ఏడీ కరుణాకరరావు

పాతపట్నం: సంచార పశు వైద్య సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలని పశువైద్యశాఖ సహాయ సంచాలకులు మంచు కరుణాకరరావు అన్నారు. కొర్లు కూడలిలో ఉన్న పశువైద్యశాల ప్రాంతీయ కార్యాలయంలో సంచార పశువైద్య సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాడి రైతులు ఆర్బీకేల ద్వారా అందిస్తున్న పశువైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీరోజు ఐదు నుంచి పది ప్రాంతాల్లో మొబైల్ వాహనం తిరగాలన్నారు. పశువైద్యులు అనిల్ కుమార్, మౌనిక, హరీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

నరసన్నపేట: స్థానిక కార్మిక సహాయ అధికారి కార్యాలయం పరిధిలో ఉన్న దుకాణాలు, సంస్థలు ఏపీ దుకాణాలు, సంస్థల చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నరసన్నపేట సహాయ కార్మిక శాఖాధికారి జయశంకర్ శుక్రవారం తెలిపారు. మీ–సేవ, సచివాలయల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఫిబ్రవరి లోగా రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. కొత్తగా దుకాణాలు పెట్టినవారు కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా షాపులు నిర్వహిస్తే జరిమానా విధించే అవకాశం ఉందన్నారు.

పరీక్షల మెటీరియల్ అందజేత

పాతపట్నం: మండలంలోని పెద్దసీది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు టిక్కలి ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్షల మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మురళీ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా చదవాలన్నారు. పాఠశాలకు మంచి పేరుతీసుకురావాలన్నారు. హెచ్ఎం బి.రామమూర్తి, ఉపాధ్యాయులు, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

కొత్తూరు: పారాపురం ఎంపీపీ పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పరీక్షను శుక్రవారం నిర్వహించారు. గులివిందపేట ఎంపీపీ పాఠశాల విద్యార్థి చింతాడ ధాన్వి ప్రథమ, ఇరపాడు ఎంపీపీ పాఠశాలకు చెందిన ఎల్.రోహిత్ ద్వితీయ, మోట్టూరు ఎంపీపీ పాఠశాలకు చెందిన శుక్లశ్రీ తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి రూ.2,000, రూ.1,500, రూ.1,000 చొప్పున నగదు బహుమతులతోపాటు జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను ఎంఈఓలు గోవిందరావు, శ్రీనివాసరావు అందజేశారు. మండలంలోని 35 ప్రభుత్వ పాఠశాలల నుంచి 135 మంది విద్యార్థులు హాజరైనట్లు హెచ్ఎం చంద్రకాంత్ తెలిపారు. పరీక్షలను ఎంఈఓలు, సర్పంచ్ కుంచాల రత్నాలు ఆధ్వర్యంలో నిర్వహించారు.

వైఎస్సార్ ఆసరాతో..

ఆర్థిక భరోసా

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, శ్రీకాకుళం పార్లమెంటరీ ఇన్‌చార్జి పేరాడ తిలక్
- వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ



నరసన్నపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వైఎస్సార్ ఆసరా నిధులు ఆర్థిక భరోసాను ఇస్తాయని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కొమనాపల్లి వైఎస్సార్ జంక్షన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన నాలుగో విడత ఆసరా సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మహిళలు ఆర్థిక స్వావలంబన చెందాలన్నదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమ్మఒడి, చేయూత, ఆసరా, రుణమాఫీ, ఇళ్ల పట్టాలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనతోపాటు పలు సంక్షేమ పథకాలు మహిళకు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సీఎం వైఎస్ జగన్‌కు అండగా నిలవాలని కోరారు.

చంద్రబాబు మోసకారి..

సీఎంగా 14 ఏళ్లు పనిచేసిన చంద్రబాబు మన జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. మోసకారి చంద్రబాబును ప్రజలు నమ్మవద్దన్నారు. మహిళా రుణాలు, రైతు రుణాలు, నిరుద్యోగ భృతి ఇలా అన్ని మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని, ఆ తరువాత జన్మభూమి కమిటీలకు పెద్దపీట వేశారన్నారు. దోచుకోవడం, దాచుకోవడమే టీడీపీ నాయకుల పని అని విమర్శించారు. మళ్లీ అధికార దాహంతో చంద్రబాబు, టీడీపీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలన్నారు. పలాస కిడ్నీ ఆస్పత్రి, మూలపేట పోర్టు, ఉద్దానం మంచి నీటి ప్రాజెక్టు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మనకు ఇచ్చిన కానుకలని, వీటిని జిల్లా ప్రజలు గుర్తు పెట్టుకుంటారన్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాం



ఇంటి ఖర్చులకు సైతం ఇబ్బంది పడేవారం. ఆసరా, చేయూత డబ్బులు కలిపి రూ.1.31 లక్షలు వచ్చాయి. ఆవులు కొన్నాం. కుటుంబం మొత్తం కష్టపడుతున్నాం. ఊరిలోనే పాల వ్యాపారం ప్రారంభించి కొంత వరకు డబ్బు సంపాదిస్తున్నాం.. కుటుంబ పోషణ భారం తప్పింది. పని దొరికింది. మాకు ఇంత కంటే ఏం కావాలి. సీఎం జగన్‌కు రుణ పడి ఉంటాం.

– పొన్నాన తేజోవతి, కత్తిరివానిపేట, జలుమూరు మండలం

ఆర్థికంగా ఊరట..



మాది రైతు కుటుంబం. కొద్దిపాటి వ్యవసాయం ఉంది. జగనన్న సీఎం అయిన తరువాత మా జీవనంలో మార్పులు వచ్చాయి. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాం. చేయూత, ఆసరా ద్వారా వచ్చిన రూ.87 వేలతో రెండు ఆవులు, నాలుగు మేకలు కొన్నాం. ఆవులు పాలు, మేకలు పిల్లలను విక్రయిస్తున్నాం. జగనన్న చేసిన ఈ సహాయం చాలా గొప్పది.

– నేతింటి రాజులమ్మ, అక్కివలస, జలుమూరు మండలం



ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మహిళా సంఘాలకు ఆసరా..

కొత్తూరు: మహిళ సంఘాల సభ్యులకు ఆసరా మొత్తం ఆర్థిక భరోసాగా ఉంటుందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నాలుగో విడత ఆసరా సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని 1061 మహిళా సంఘాల్లోని 11038 మంది సభ్యులకు నాలుగు విడత ఆసరా నిధులు రూ.23.89 కోట్లు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేశారన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. మహిళల పేరుతోనే సంక్షేమ పథకాలను సీఎం జగన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. టీడీపీ పాలనలో చంద్రబాబు మహిళ సంఘాలకు రుణాలు మాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. చంద్రబాబు పాలనలో మహిళ సంఘాల సభ్యులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎన్నికలు మరో రెండు నెలల్లో వస్తున్నందున టీడీపీ నాయకులు మాయమాటలు చెప్పడానికి గ్రామాలకు వస్తారన్నారని, వారిని నమ్మవద్దన్నారు. సీఎం జగన్ చిత్రపటానికి మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగరరావు, ఎంపీడీఓ త్రివిక్రమరావు, ఏపీఎం జనార్దనరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, ఎంపీటీసీ సభ్యురాలు గండివలస రత్నకుమారి, సర్పంచ్ కుంచాల రత్నాలు, పారిపల్లి భారతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, సారిపల్లి సతీష్, వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, కలమట రమేష్‌బాబు, వనుము లక్ష్మీనారాయణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పంకజదాస్, పార్టీ నాయకులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.28 కోట్ల చెక్కు పంపిణీ..

జలుమూరు మండంలోని 1095 మహిళా సంఘాల్లోని 11,413 మంది సభ్యులకు రూ.28 కోట్లు చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, వైస్‌ఎంపీపీలు తంగి మురళీ కృష్ణ, డోల నాగరత్నం, స్థానిక నాయకులు మెండ కృష్ణ, వాన రాజు, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, ఎంఎంఎస్ అధ్యక్షురాలు పిట్ట వనజాక్షి, మండల సలహాదారుడు పైడి విఠల్‌రావు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కృష్ణసాగరం కాజ్‌వే మంజూరుపై హర్షం



కాజ్‌వే నిర్మించనున్న స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ సావిత్రమ్మ, వైఎస్సార్‌సీపీ నాయికులు

పాతపట్నం: సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ దొర సావిత్రమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరరావు, ఏఎంసీ చైర్మన్ కొండాల అర్జునుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం అన్నారు. మండలంలోని గంగువాడ పంచాయతీ బి.గోపాలపురం గ్రామ సమీపంలో కాజ్‌వే నిర్మాణం కానున్న ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. గంగువాడ–బి.గోపాలపురం మధ్య కృష్ణసాగరంపై కాజ్‌వే నిర్మాణం చేయడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవ తీసుకుని కాజ్‌వే నిర్మాణం ఏర్పాటు కోసం నేరుగా సీఎం జగన్‌కు విన్నవించారన్నారు. దీనిపై స్పందించిన సీఎం జగన్.. జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధులు రూ.40 లక్షలు మంజూరు చేశారన్నారు. కాజ్‌వే నిర్మాణం చేపడితే సుమారు 6 గిరిజన గ్రామాల ప్రజల రాకపోకలకు, రైతులకు ఉపయోగపడుతుందన్నారు. కాజ్‌వే లేకపోవడంతో వర్షా కాలంలో ఈ ప్రాంతంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. కాజ్‌వేకు నిధులు మంజూరు కావడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు. పార్టీ మండల యువజన కార్యదర్శి గోకవలస రాము, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జి.అప్పన్న, పార్టీ నాయకులు పడాల రంజిత్, బెజ్జిపల్లి శ్రీధర్, బట్టి సూర్యనారయణ, పనుకు మోహన్, చవితి కమల, పోతుల శ్రీనివాసరావు, మజ్జి వరదరాజులు, టంకాల ఢిల్లేశ్వరరావు, లక్ష్మణరావు, చంటి, నూకయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాల్లో తప్పులు ఉండకూడదు



మాట్లాడుతున్న ఎంపీపీ ఆరంగి మురళి

నరసన్నపేట: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ సర్వే పూర్తి అయిన తరువాత కూడా తప్పులు కనిపిస్తున్నాయని, ఇటువంటివి లేకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. స్థానిక మూడో సచివాలయంలో గొట్టిపల్లి రెవెన్యూకు సంబంధించి రీ సర్వేపై గ్రామ సభను శుక్రవారం వీఆర్వో ఎం.అప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ రీ సర్వేలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు. పట్టాదారు పుస్తకాల్లో భూముల వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, ఉప సర్పంచ్ ఎస్.కృష్ణబాబు మాట్లాడుతూ రికార్డుల్లో తప్పులు లేకుండా చూడాలన్నారు. డీటీ గాయిత్రి మాట్లాడుతూ రీ సర్వేలో తగిన జాగ్రత్తలు తీసుకుంటామని, తప్పులు లేకుండా రైతులకు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రైతులు తమ పొలాల వద్దకు వచ్చి వివరాలు తెలియజేయాలని కోరారు. ఎంపీడీఓ రామకృష్ణారావు, జేసీఎస్ కన్వీనర్ ఎస్.నర్సింగరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజాపు అప్పన్న, ఎంపీటీసీ రాజేశ్వరారవు పాల్గొన్నారు. గొట్టిపల్లిలోనూ గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ అవ్వ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన

- ఇంటింటికీ కుళాయిలతో స్వచ్ఛమైన తాగునీరు
- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం



బోరగవలసలో తాగునీటి కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గడపకూ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొరగాం పంచాయతీ పరిధి బోరగవలసలో రూ.36 లక్షలతో, తమ్మినాయుడుపేట పంచాయతీ కటకమయ్యపేటలో రూ.31 లక్షతో, తమ్మినాయుడుపేటలో రూ.40 లక్షలతో జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయిల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఆఖరుకి కుళాయిల నిర్మాణ పనులు పూర్తిజేసి తాగునీరు అందిస్తామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, తమ్మినాయుడుపేట సర్పంచ్ మూడడ్ల సుదీష్ణ, గుమ్మడి రాంబాబు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ



హిరమండలం: శ్రీకాకుళం రిమ్స్‌లో జమ్మాన జోగులుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ లక్ష్మి

హిరమండలం: కొత్తకొండరాగోలు గ్రామానికి చెందిన జమ్మాన జోగులు, జమ్మాన వెంకటమ్మలకు గ్రామ వలంటీర్ బి.లక్ష్మి శ్రీకాకుళం వెళ్లి వృద్ధాప్య, అభయ హస్తం పింఛన్లను శుక్రవారం అందించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హిరమండలంలోని ప్రేమ సాయి వృద్ధాశ్రమంలో ఆశ్రమ వాసిగా ఉన్న గుడ్ల వరలక్ష్మి కాలు జారిపడి గాయపడింది. శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో పొంది రాజాంలో ఉన్న కుమార్తె ఇంట్లో ఉంటుంది. గ్రామ వలంటీర్ బి.కమలకుమారి రాజాం వెళ్లి పింఛన్ అందించారు.

జలుమూరు: లింగంనాయుడుపేటకు చెందిన ధర్మాన నరసింహులు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. నరసింహులుకు వృద్ధాప్య పింఛన్‌ను గ్రామానికి చెందిన వలంటీర్ ఎం.శ్రీనివాసరావు అందించారు.

నేడు వైఎస్సార్ ఆసరా సంబరాలు

హిరమండలం: మండల కేంద్రంలోని సచివాలయం–3 సమీప ఆవరణంలో శనివారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి హాజరవుతారన్నారు. హిరమండలం సచివాలయం–1 కార్యాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, మహిళలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ఆసరా సభ ఏర్పాట్ల పరిశీలన



ఆస్పత్రి ఆవరణలో స్థల పరిశీలన చేస్తున్న కృష్ణచైతన్య, నాయకులు

సారవకోట: బుడితి సీహెచ్‌సీ ఆవరణలో శనివారం నాలుగో విడత ఆసరా సంబరాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు స్థలాన్ని, ఏర్పాట్లను పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య శుక్రవారం పరిశీలించారు. అనంతరం సీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యాధికారి సుజనీకుమారితో పలు అంశాలపై చర్చించారు. ఆస్పత్రి ఆవరణలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారి కోరారు. ఎంపీడీఓ రాంబాబుతో కృష్ణచైతన్య మాట్లాడి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, పార్టీ నాయకులు నిక్కు రాజశేఖర్, నిక్కు కృష్ణారావు, బోర శ్రీరామూర్తి, మెండ రామకృష్ణ, జాడ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

హిరమండలం: పిండ్రువాడకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో కుష్టువ్యాధిపై వైద్య సిబ్బంది శుక్రవారం అవగాహన కల్పించారు. శరీరంపై స్పర్శలేని మచ్చలుంటే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రాథమిక దశలోనే ఈ వ్యాధిని గుర్తించి మందులు వాడితే నయమవుతుందన్నారు. ఏఎన్ఎంలు నిర్మల, కవిత, అంగన్‌వాడీ కార్యకర్త ఆర్.పద్మారాణి, ఆశ కార్యకర్త వి.మీన పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతుల పరిశీలన

హిరమండలం: మండలంలోని తంప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఎంఈఓ కె.రాంబాబు శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులందరూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని, బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు.

విశ్రాంత ఉద్యోగ సంఘాలను పటిష్టం చేయాలి



మాట్లాడుతున్న శ్యామసుందరరావు

నరసన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ప్రతిఒక్కరూ సంఘాల్లో సభ్యులుగా ఉండాలని, సంఘాలను పటిష్టం చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్యామసుందరరావు కోరారు. స్థానిక కోవెలవీధిలో నరసన్నపేట విశ్రాంత ఉద్యోగుల సంఘం వార్షిక సమావేశం శుక్రవారం నిర్వహించారు. దీంట్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతీ మండలంలో విశ్రాంత ఉద్యోగుల సంఘాలు ఉన్నాయని, వీటిని మరింత బలోపేతం చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమ డైరెక్టర్ వనిత మాట్లాడూతూ సీనియర్ సిటిజన్లకు కేంద్ర ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇస్తుందని, దీంతో రూ.5 లక్షల వరకు వైద్యం పొందవచ్చన్నారు. విశ్రాంత ఉద్యోగులతో పాటు సీనియర్ సిటిజన్స్ అందరికీ ఈ కార్డులు మంజూరు చేస్తారన్నారు. జిల్లా సంఘం కార్యదర్శి నర్సింహమూర్తి, నరసన్నపేట సంఘం అధ్యక్షుడు ఎస్.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమం



సంక్షేమ పథకాల లబ్ధి పత్రాన్ని అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- ప్రజల్లో హర్షాతిరేకాలు
- స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: గ్రామాల్లో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతుండటంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని తోలాపిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకున్నారు. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందుతుండటంతో సీఎం జగన్‌పై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలను సీఎం జగన్ చేరువ చేశారన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన చేస్తున్నారన్నారు. మరళా సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బి.సునీల్, పప్పల రాధాకృష్ణ, దుంపల శ్యామలరావు, పప్పల అన్నాజీరావు, పప్పల రమణమూర్తి, బోనిగి సింహాచలం, దుంపల లక్ష్మణరావు, దుంపల సీతారాం, పొన్నడ గణపతిరావు, గురుగుబెల్లి యువరాజు, పాత్రుని చిన్నబాబు, గురుగుబెల్లి నారాయణరావు, పప్పల తవిటినాయుడు, పప్పల జగన్నాథరావు, దుంపల నాగరాజు, పప్పల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ సీతారాం

గ్రామాల్లోనే సుపరిపాలన

గ్రామాల్లో సచివాలయాలతో సుపరిపాలన అందుబాటులోకి వచ్చిందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. తోలాపిలో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. సచివాలయం భవనంలోని వివిధ గదులను కార్యదర్శి జనార్దనరావుతో ప్రారంభించారు. స్పీకర్‌ను గ్రామస్తులు సన్మానించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



పాతపట్నం: అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ, వైద్యులు

పాతపట్నం: స్థానిక విక్టరీ పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ కె.వెంకన్నబాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య సేవలపై రోగులతో మాట్లాడారు. 351 మందికి వైద్య సేవలు అందించారు. సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, ఈఓ కూర్మారావు, శిర్ల జోగారావు, గంగువాడ ఆస్పత్రి వైద్యుడు శివ, రిమ్స్ వైద్యులు పద్మప్రియ, రేష్మా, కంటి వైద్యురాలు రత్నప్రియ, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బూర్జ: మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

పాలవలసలో..

బూర్జ: జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరమని డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు అన్నారు. పాలవలస గ్రామ సచివాలయంలో బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జి.రాజశేఖర్,ఐ.పావని ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. పలువురి వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు అందజేశారు. స్థానిక సర్పంచ్ జల్లు అంబుజాక్షి, స్పెషలిస్టు వైద్యులు, పీహెచ్‌సీ, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

శ్రీకాకుళం

9912220343

Office mail : sklmadvt@gmail.com